వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, నవంబరు 25, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## దిగ్గజ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

::: సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సినీ ప్రముఖులు



ముంబాయి : ప్రముఖ బాలీవుడ్ హీరో ధర్మేంద్ర (89) మృతి చెందారు. అయన గతకొంత కాలంగా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో సెఓమవారం కన్నుమూశారు. అక్టోబరు 31న ధర్మేంద్ర అనారోగ్యం పాలవగా, ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆయన చనిపోయారంటూ వార్తలు వచ్చాయి. అయన చనిపోలేదు.. సాధారణ చెకప్

(మిగతా 2వ పేజీలో)

## ఇక నుంచి డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్!

**హైదరాబాద్, నవంబర్ 24 (వాయిస్ టుడే)**



తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతిని అరికట్టేందుకు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే.. సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇన్నాళ్లు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే ఇస్తున్న 'పట్టా' (లేదా టైటిల్) విధానాన్ని ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వర్తింపజేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. ఆస్తి యజమానుల పేరు మీద పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తరుచూ వెలుగు చూస్తున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం వంటి సమస్యలను ప్రభుత్వం చాలా గౌరవంగా తీసుకుంది. ముఖ్యంగా ఆస్తి వివాదాలు ఎక్కువై కోర్టులకు ఎక్కుతుండటం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వల్లే ఈ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పుల కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు కలిసి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో మానవ ప్రమేయాన్ని తగ్గించి.. అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా.. అత్యాధునికమైన 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ టెక్నాలజీ గొప్పతనం ఏంటంటే.. ఒకసారి ఆస్తి వివరాలు ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం. ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్ కార్పోరేటర్లతో కేటీఆర్ భేటీ

### కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం



హైదరాబాద్ : తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం అయ్యారు. మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మంగళవారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం పై కార్పొరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం చేసారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరఫున కేటీఆర్ వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండవసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పైన పోరాటం చేసిన తీరును ప్రత్యేకంగా

(మిగతా 2వ పేజీలో)



## తగ్గిన బంగారం ధర

**ముంబై, నవంబర్ 24, (వాయిస్ టుడే)**

పసిడి ప్రియులకు ఈ సోమవారం పండగలాంటి వార్త అందింది. బంగారం కొనాలని చూస్తున్న వారికి ఇది ఒక గొప్ప శుభవార్త. మార్కెట్లు తెరుచున్న వెంటనే బంగారం ధర భారీగా తగ్గింది. 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాముపై 71 రూపయాలు, 22క్యారెట్ల బంగారం ఒక గ్రాముపై 65 రూపాయలు, 18 క్యారెట్ల బంగారం ఒక గ్రాము 53 రూపాయల చొప్పున దిగివచ్చింది. దీంతో దేశీ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ. 1,25,130 పలుకుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాము రూ. 1,14,700 పలుకుతుండగా, 18 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ. 93850 లకు చేరింది. గోల్డ్ లవర్స్‌కి ఈ తగ్గిన ధరలు నిజంగానే కాస్త ఊరటనిస్తాయని చెప్పాలి. ఇదిలా ఉంటే, పసిడి బాటలో వెండి కూడా పయనించింది. వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. వెండి గ్రాము ధర రూపాయి తగ్గి రూ. 171లకు చేరింది. దీంతో కేజీ వెండి ధర రూ. 1,71,000 ధర పలుకుతోంది. నవంబర్ 24 సోమవారం హైదరాబాద్ సహా విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర తులానికి రూ. 710 తగ్గి రూ. 1,25,130 పలుకుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. 650 తగ్గింది. దీంతో 10గ్రాముల ధర రూ. 1,14,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ. 530 తగ్గి రూ. 93,850 పలుకుతోంది.



## కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ, నవంబర్ 24, (వాయిస్ టుడే)నూతన CJIగా ప్రమాణం చేసిన జస్టిస్ సూర్యకాంత్.. ఆయన ఇచ్చిన 10 ముఖ్యమైన తీర్పులు ఇవే న్యాయమూర్తి సూర్యకాంత్ 24 నవంబర్ న 53వ CJI గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్టికల్ 370, మహిళా రిజర్వేషన్ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారంనాడు దేశ 53వ ప్రధాన న్యాయమూర్తి (CJI)గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జస్టిస్ సూర్యకాంత్‌లో సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆయన జస్టిస్ బి.ఆర్. గవాయి స్థానంలో ఇటీవల సీజేఐగా నియమితులయ్యారు. నూతన సీజేఐ సూర్యకాంత్ ఫిబ్రవరి 9, 2027 వరకు పదవీకాలంలో కొనసాగుతారు. సుప్రీంకోర్టులో తన సుదీర్ఘ పదవీకాలంలో ఆయన అనేక ముఖ్యమైన, కీలక తీర్పులు ఇచ్చారు. హర్యానాలోని హిస్సార్‌లో ఒక సాధారణ కుటుంబం 10 ఫిబ్రవరి 1962న జన్మించిన జస్టిస్ సూర్యకాంత్ దేశ అత్యున్నత న్యాయస్థానం అత్యున్నత పదవికి చేరుకున్నారు. ఆయన హిస్సార్‌లో లా ప్రాక్టీస్ ప్రారంభించారు. తరువాత పంజాబ్– హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ కొనసాగించారు. 2018లో ఆయన హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

**జస్టిస్ సూర్యకాంత్ 10 ముఖ్యమైన తీర్పులు**

1. ఆర్టికల్ 370 పై చారిత్రాత్మక తీర్పు జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేసే నిర్ణయాన్ని సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరు. ఈ తీర్పు గత కొన్ని సంవత్సరాలలో అత్యంత చర్చనీయాంశమైన రాజ్యాంగ నిర్ణయాలలో ఒకటి.

2. దేశద్రోహ చట్టంపై స్టే సెక్షన్ 124A (దేశద్రోహం) పై స్టే విధించారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని సమీక్షించే వరకు దానిని అమలు చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించిన ధర్మాసనంలో

(మిగతా 2వ పేజీలో)



## మంత్రుల వాట్సప్ హ్యాక్

**హైదరాబాద్, నవంబర్ 24, (వాయిస్ టుడే)**

సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) గ్రూపుతో పాటు పలువురు రాష్ట్ర మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులను లక్ష్యంగా చేసుకున్నారు. ఎస్‌బీఐ బ్యాంక్ ఆధార్ అప్‌డేషన్ పేరుతో ఫేక్ ఏపీకే ఫైల్స్‌ను షేర్ చేసి.. తొలుత జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేశారు. వారి ఫోన్ల ద్వారానే కీలక గ్రూపుల్లోకి చొరబడ్డారు. ఈ ఘటన రాష్ట్ర పరిపాలనలో కలకలం రేపింది. సైబర్ పోలీసులు వెంటనే అప్రమత్తమై.. ఏపీకే ఫైల్స్, అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం

(మిగతా 2వ పేజీలో)

## జగన్, కేటీఆర్ చర్చోపచర్చలు

**హైదరాబాద్, నవంబర్ 24, (వాయిస్ టుడే)**



తెలుగు రాష్ట్రాల్లో కెసిఆర్, జగన్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసిన విషయమే. పరస్పర రాజకీయ ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా ఇద్దరు వెళ్తారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడి రాజకీయ ప్రయోజనాలకి పెద్దపీట వేశారు. అయితే ఇప్పుడు ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. వారిద్దరూ ఉమ్మడి శత్రువుగా భావించే చంద్రబాబు ఏపీకి సీఎం అయ్యారు. ఆయన సన్నిహితుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై చంద్రబాబు కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు విషయంలో కెసిఆర్ పార్టీ వైఖరి మారింది. కానీ జగన్ మాత్రం అదే శత్రుత్వంతో మెలుగుతున్నారు. ఎందుకంటే ఏపీలో నేరుగా ప్రత్యర్థి కాబట్టి. ప్రస్తుతం బెంగళూరులో ఎక్కువగా గడుపుతున్న జగన్మోహన్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ వెళ్లారు. అక్కడ భారీగా జన సమీకరణ చేశారు. హైదరాబాదు నుంచి బెంగళూరు చేరుకున్న జగన్మోహన్ రెడ్డిని తాజాగా ప్రైవేటు కార్యక్రమంలో కలుసుకున్నారు కేటీఆర్. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ రెండు పార్టీలకు చంద్రబాబుఉమ్మడి శత్రువు. ఆపై కాంగ్రెస్ అంటే వ్యతిరేక స్వభావం. బిజెపితో కలవాలనుకున్న వీలు లేని పరిస్థితి. ఏ కూటమిలో చేరే పరిస్థితి కూడా లేదు. ఇటువంటి సంకట స్థితిని ఆ రెండు పార్టీలు ఊహించి ఉండవు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం రీత్యా కెసిఆర్ అంత క్రియాశీలకంగా లేరు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారు. అయితే ఆయన నేరుగా జగన్మోహన్ రెడ్డితో చర్చలు జరపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. అసలు జగన్మోహన్ రెడ్డితో కేటీఆర్ ఏం చర్చించారు? రాజకీయంగా కలిసి అడుగులు వేయబోతున్నారా? లేకుంటే ఎన్నికల వరకు వేచి చూడాలనుకుంటున్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. అయితే తప్పకుండా కొద్ది రోజులపాటు వేచి ఉండాల్సిందేనని ఇద్దరు నేతలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2029 ఎన్నికల ముందున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుందామని నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బిజెపిని తెలుగుదేశం పార్టీ విడిచిపెట్టదు. జనసేన సైతం ఆ సాహసం చేయదు. అందుకే లేనిపోని రాజకీయాలు చేయడం కంటే గతం మాదిరిగా

(మిగతా 2వ పేజీలో)

# ఇక నుంచి డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్!

సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి.డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది.రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసే విధానానికి కూడా ఈ కొత్త విధానంలో అడ్డుకట్ట పడుతుంది. వెంచర్లలో రోడ్లు, పార్కులు వంటి మౌలిక వసతుల కోసం స్థలాన్ని కేటాయించకుండా.. ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. ఇకపై.. లేఅవుట్‌లోని రోడ్లు, పార్కులను ముందే డిక్లేర్ చేసి, మిగిలిన ప్లాట్ల విస్తీర్ణం వాస్తవ భూమికి సరిపోతేనే రిజిస్ట్రేషన్లు జరిగేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నారు.ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. దీనివల్ల నకిలీ పత్రాలు సృష్టించి అమ్మే ముఠాల ఆటలు సాగవు. ఆస్తి తగాదాలు సగానికిపైగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తున్నది.కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.



# కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్



ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు.

**3. పెగాసస్ స్పైవేర్ వివాదం**

పెగాసస్ స్పైవేర్ కేసులో జస్టిస్ సూర్యకాంత్ విచారణ కోసం సైబర్ నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నవారిలో ఒకరు. జాతీయ భద్రత పేరుతో ప్రభుత్వానికి అపరిమిత అధికారాలు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది.

**4. బిహార్ ఓటర్ల జాబితా వివాదం**

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఓటర్ల జాబితా నుండి తొలగించిన 65 లక్షల మంది పేర్ల పూర్తి వివరాలను బహిరంగపరచాలని ఆయన ఎన్నికల సంఘానికి ఆదేశించడం తెలిసిందే.

**5. మహిళల హక్కులు, స్థానిక సంస్థల పాలన**

ఒక మహిళా సర్పంచ్‌ను పదవి నుండి తొలగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఆమె పదవిని జస్టిస్ సూర్యకాంత్ పునరుద్ధరించారు. మహిళలపై వివక్షతను అంగీకరించలేమని తన తీర్పులో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్తో సహా అన్ని బార్ అసోసియేషన్లలో 1/3 సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలని సూచించారు. ఇది ఒక చారిత్రాత్మక చర్యగా పరిగణిస్తారు.

**6. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై పరిశీలన**

ఇటీవల గవర్నర్, రాష్ట్రపతికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని విషయాల్లో ప్రశ్నలు లేవనెత్తున్నాయి. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలకు సంబంధించిన ముఖ్యమైన కేసులను విచారిస్తున్న రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన ఒకరు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం రావాల్సి ఉంది.

**7. ప్రధాని మోదీ భద్రతా లోపంపై విచారణ**

2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటన సందర్భంగా భద్రతా లోపం తలెత్తింది. దీనిపై జస్టిస్ ఇందు మల్హోత్రా అధ్యక్షతన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

**8. వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (OROP)**

వన్ ర్యాంక్-వన్ పెన్షన్ OROP పథకానికి ఆయన రాజ్యాంగపరమైన గుర్తింపు ఇచ్చారు. ఈ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు.

**9. మహిళా హక్కులపై బలమైన వైఖరి**

న్యాయ వృత్తి, సంస్థలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం కాలాన్ని బట్టి అవసరమని, కాబట్టి బార్ అసోసియేషన్లలో రిజర్వేషన్లు అవసరమని ఆయన తన ప్రత్యేక తీర్పులో స్పష్టం చేశారు.

**10. రణవీర్ ఇలాహాబాడియా కేసు**

అవమానకరమైన, తీవ్ర వ్యాఖ్యలపై పాడ్‌కాస్టర్ రణవీర్ ఇలాహాబాడియాను జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే సామాజిక మర్యాదలను ఉల్లంఘించే హక్కు కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.జస్టిస్ సూర్యకాంత్ అనేక జాతీయ, అంతర్జాతీయ న్యాయ సంస్థలకు సహకరించారు. ఆయన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాలక మండలిలో సభ్యుడిగా ఉన్నారు. వివిధ న్యాయ కమిటీలలో జస్టిస్ సూర్యకాంత్ చురుకైన పాత్ర పోషించారు.

## ఓఆర్ఆర్‌పై ఆగి ఉన్న కారులో మంటలు, వ్యక్తి సజీవదహనం

### హనుమకొండకు చెందిన దుర్గాప్రసాద్ మృతి

### మియాపూర్ నుంచి స్వగృహానికి వెళ్తూ విషాదం

హైదరాబాద్ : ఔటర్ రింగ్ రోడ్డుపై తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదంలో ఓ వ్యక్తి సజీవదహనం అయ్యాడు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కలచివేసింది. హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం జైగిరి గ్రామానికి చెందిన తల్లపల్లి దుర్గాప్రసాద్ (34) టీవీ చానెల్‌ను నడుపుతూ నగరానికి పని నిమిత్తం ఆదివారం రాత్రి వచ్చారు. మియాపూర్‌లోని బంధువుల వద్ద రాత్రి బస చేసిన దుర్గాప్రసాద్ తెల్లవారుజామున స్వగృహానికి బయల్దేరారు. ఉదయం 4.30 ప్రాంతంలో ఓఆర్ఆర్‌పై శామీర్‌పేట ప్రాంతానికి చేరుకున్నప్పుడు ఆయన ప్రయాణిస్తున్న టీఎస్ 03 ఎఫ్‌డీ 7688 నంబర్ గల ఎకో స్పోర్ట్స్ కారు రోడ్డు పక్కన ఆగిన క్షణాల్లోనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లోనే వాహనాన్ని పూర్తిగా చుట్టుకుని దుర్గాప్రసాద్ బయటకు రావడానికి వీలు లేకపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపుచేసినా అప్పటికే దుర్గాప్రసాద్ పూర్తిగా కాలిపోయి అస్థిపంజరంగా మారిపోయాడు. సంఘటన స్థలంలో క్లూస్ టీం సాక్ష్యాలను సేకరించింది. కారు ఆగి ఉన్న సమయంలోనే మంటలు ప్రారంభమైనట్టు ప్రాథమికంగా గుర్తించినట్లు శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## డిసెంబర్ 17లోపు రూ.5,100 కోట్లు చెల్లించాలి

### ::: సందేసర సోదరుల కేసులో సుప్రీం కీలక తీర్పు

గుజరాత్‌కు చెందిన వ్యాపారవేత్తలు సందేసర సోదరుల భారీ ఆర్థిక మోసం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని ఎగవేతకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి సుప్రీం కోర్టు పెద్ద ఉపశమనం కలిగించే తీర్పును ఇచ్చింది. రుణదాతలకు రూ. 5,100 కోట్లు వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా చెల్లించేందుకు సోదరులు సిద్ధమయ్యారని కోర్టుకు తెలియగా, దీనికి ధర్మాసనం అంగీకరించింది. డిసెంబర్ 17లోపు ఈ మొత్తాన్ని డిపాజిట్ చేస్తే, సీబీఐ, ఈడీ, పీఎంఎల్‌ఏ కింద నమోదైన అన్ని క్రిమినల్ కేసుల విచారణను నిలిపివేస్తామని స్పష్టంచేసింది. నితిన్ సందేసర, చేతన్ సందేసర, దీప్తి సందేసర కుటుంబ సభ్యులతో కలిసి స్టెర్లింగ్ బయోటెక్ పేరుతో పెద్ద స్థాయి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపారు. ఈ సంస్థ భారత్‌తో పాటు విదేశీ బ్యాంకుల నుంచి సుమారు రూ. 14,000 కోట్లకు పైగా రుణాలు తీసుకుని వాటిని డొల్ల సంస్థల ద్వారా విదేశాలకు మళ్లించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ స్కామ్ భారత్‌లోని అతిపెద్ద బ్యాంకింగ్ మోసాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. స్టెర్లింగ్ బయోటెక్‌పై పలువురు బ్యాంకులు మరియు దర్యాప్తు సంస్థలు తగ్గిన సంఖ్యలో కాదు ం పదుల సంఖ్యలో కేసులు నమోదు చేశాయి. సుప్రీం కోర్టు ముందూ ఈ కేసులు చాలాకాలం నుంచి కొనసాగుతున్నాయి. అయితే రుణాల్ని తిరిగి చెల్లించేందుకు సిద్ధమైన సందేసరుల ప్రతిపాదనను కోర్టు అనుకూలంగా పరిగణించి, ప్రజాధనాన్ని తిరిగి రప్పించడం అత్యంత ముఖ్యమని వ్యాఖ్యానించింది. ఒకసారి నష్టం చేసిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత క్రిమినల్ విచారణ కొనసాగించడం ప్రయోజనం ఉండదని ధర్మాసనం స్పష్టం చేసింది.

## నిరంజన్ రెడ్డి.. పుచ్చె పగులుతుంది

### ::: కవిత మాస్ వార్నింగ్



**వరంగల్, నవంబర్ 24, (వాయిస్ టుడే) :** నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నిరంజన్ రెడ్డి పుచ్చ లేసి పోతుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి జాగృతి అధ్యక్షురాలు కవిత వార్నింగ్ ఇచ్చారు. తండ్రి వయసు వారని ఇప్పటికీ గౌరవిస్తున్నా. ఎక్కువ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆమె వనపర్తిలో పర్యటించారు.అక్కడ మీడియాతో మాట్లాడిన ఆమె నిరంజన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇక్కడి బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి కారణంగా బీఆర్ఎస్ కోలుకోని విధంగా దెబ్బతింటోందని.. మూడు, మూడు సార్లు 32 మంది బీసీల పై అన్యాయంగా కేసులు పెట్టించాడన్నారు. నిరంజన్ రెడ్డి మూడు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారు. కష్ఠం చేసి కట్టుకుంటే సరే...కృష్ణా నదిని కబ్జా చేసి కట్టుకున్నారన్నారు. ఈ విషయం కేసీఆర్ గారి తెలియదా? హరీష్ రావు గారు తన మనిషి అని కేసీఆర్ గారికి తెలియకుండా చేస్తున్నారా? అని ప్రశ్నించారు. నిరంజన్ గారి అరాచకాలు ఘోరతి ఘోరంగా ఉన్నాయని చిన్నపిల్లాడిని అడిగిన చెబుతున్నారని.. ఇలాంటి వ్యక్తి నాపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మీరు ఎమ్మార్వో ఆఫీస్ తగలబెట్టారు. కేసీఆర్ గారికి అది తెలిసినా ఊరుకుంటే మాత్రం అది తప్పేనన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కేసీఆర్ గారు అవకాశం ఇస్తే ప్రజల రక్తం తాగుతారా? ఎదుల రిజర్వాయర్ కూడా మీరు పూర్తి చేయలేదు. కానీ మీకు మీరే నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకున్నారు. జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. పాత వాటికే కనెక్ట్ చేసి నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకోవటం సరికాదు. పెబ్లేరు సంత చాలా ఫేమస్. అక్కడ 32 ఎకరాలను నిరంజన్ రెడ్డి మనుషులు కబ్జా పెట్టి అమ్ముకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. వనపర్తి, పెబ్బేరు ఎక్కడైనా కబ్జాలేనా? నిరంజన్ రెడ్డి గారి భూదాహానికి అంతులేదా అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులను ఏ పార్టీ కూడా ఎంకరేజ్ చేయవద్దని..ఇలాగే ఉంటే బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో బతికి బట్టకట్టదన్నారు. హరీష్ రావు మనిషి కాబట్టే నిరంజన్ రెడ్డిపై సీఎం చర్యలు తీసుకోవటం లేదన్నారు. నేను చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేద్నారు. మీ అరాచకాలు కేసీఆర్ గారి తెలియవని అనుకుంటున్నా. అందుకే మీడియా ద్వారా చెబుతున్నానన్నారు. ఇలాంటి వాళ్లను ప్రజల మీదకు రుద్దటం అన్యాయమన్నారు. తెలంగాణ తెచ్చుకున్నదే బీమా, నెట్టంపాడు, కల్వకుర్తి లాంటి ప్రాజెక్ట్ లు పూర్తి చేయటానికి. కానీ ఇప్పుడు వరకు అది జరగలేదన్నారు. 2004, 2005 లోనే ఇక్కడ ప్రజల భూములు తీసుకున్నారు. వారికి ఆర్ అండ్ ఆర్ కాలనీ కట్టించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. పైగా ఇష్టమున్నట్లు గేట్లు ఎత్తటంతో సగం ఊళ్లోకి నీళ్లు వస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రావుల చంద్రశేఖర్ రావు గారు మంచి మనిషి. అవినీతి మరక లేని వారు. ఆయన కేసీఆర్ గారికి ఈ విషయాన్ని చెప్పి ప్రజలకు న్యాయం చేయాల్సిందన్నారు. ఇప్పటికైనా ఈ అంశంలో ఇక్కడి ప్రజల తరపున ముందుండి పోరాడాలని కోరారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కేటీఆర్ భేటీ

ప్రస్తావించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన తీరుపైన కేటీఆర్ అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన జరగనున్న దీక్ష దివాస్ ను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. దీక్ష దివాస్ సంబరాలకు సంబంధించి హైదరాబాద్ నగరంలో చేయనున్న ఏర్పాట్లపైన మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ పోరాటంలో ఎన్ని ప్రయత్నాలు జరిగినా, కేసీఆర్ గారి దీక్ష తర్వాతనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని ఇంతటి గొప్ప ఘట్టాన్ని ప్రజలందరికీ మరోసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆ దిశగా ఈనెల 29వ తేదీన హైదరాబాద్ నగరంలో భారీగా దీక్ష దివాస్ ను నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## జగన్, కేటీఆర్ చర్చోపచర్చలు

ఒంటరి పోరాటమే ఆ రెండు పార్టీలకు ముందున్న కర్తవ్యం. మరోవైపు జగన్మోహన్ రెడ్డితో పాటు కేటీఆర్ కు కేసులు వెంటాడుతున్నాయి. ఈ క్షణంలోనైనా వారి అరెస్టు జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. అయితే వారు జైలుకు వెళ్తే పార్టీలు ఎవరు నడుపుతారు అన్నది ప్రశ్న. ఆ ఇద్దరు నేతలకు చెల్లెళ్ల నుంచి ప్రమాదం ఉంది. తెలంగాణలో కవిత, ఏపీలో షర్మిల సోదరులను విభేదించి రాజకీయాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే చెల్లెళ్లను ఎలా కట్టడి చేయాలో తెలియక ఇద్దరు మల్ల గుల్లాలు పడుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో సైతం సెటైర్లు పడుతున్నాయి.

## దిగ్గజ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

కోసమని ఆస్పత్రికి తీసుకెళ్లామని ఆయన కుటుంబం తెలిపింది. అయన రోగ్యం నిలకడగానే ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హేమ మాలిని, సన్నీ దీయోల్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ధర్మేంద్ర మృతి సంగతి తెలుసుకుని సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్ జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.

## మంత్రుల వాట్సప్ హ్యాక్

ఎన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా.. రకరకాల మోసపూరిత విధానాలను అనుసరిస్తూ సవాలు విసురుతున్నారు. తాజాగా.. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) గ్రూపుతో సహా పలువురు రాష్ట్ర మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులను లక్ష్యంగా చేసుకుని హ్యాక్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.ఈ సైబర్ దాడిలో కేటుగాళ్లు అనుసరించిన విధానం తెలివైనదిగా ఉంది. వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) పేరును.. ఆధార్ అప్‌డేషన్ పేరును అడ్డుపెట్టుకున్నారు. మంత్రులు, జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న గ్రూపుల్లోకి ప్రవేశించి.. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తూ ప్రమాదకర ఏపీకే ఫైల్స్‌ను షేర్ చేశారు.తొలుత ఓ జర్నలిస్టుకు సంబంధించిన ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ ఫోన్ ద్వారానే ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూపు, డిప్యూటీ సీఎం గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు వంటి అత్యంత కీలకమైన మీడియా సంబంధిత వాట్సాప్ గ్రూపులను ప్రభావితం చేశారు. ఈ ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేసిన వెంటనే.. వినియోగదారుల ఫోన్‌లోని నియంత్రణ వ్యవస్థను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. అప్పటి నుంచి ఆ ఫోన్ ద్వారానే గ్రూపుల్లో ఎస్‌బీఐ ఆధార్ లింకు పేరుతో ఆ ఫైల్స్ ప్రత్యక్షమయ్యాయి. అయితే.. ఈ హ్యాకింగ్ వార్త వైరల్ అయిన వెంటనే సీఎంవో గ్రూపు అడ్మిన్‌లు స్పందిస్తూ.. 'సీఎంవో గ్రూపు సురక్షితం' అని సమాచారం అందించారు.రాష్ట్ర పరిపాలనలో కీలకమైన సమాచార మార్పిడి జరిగే గ్రూపులను లక్ష్యం చేసుకోవడం వెనుక.. కేవలం డబ్బు దండుకోవడమే కాకుండా.. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించడం లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి దురుద్దేశాలు కూడా ఉండే అవకాశం ఉందని సైబర్ నిపుణులు అనుమానిస్తున్నారు.వాట్సాప్ గ్రూపుల హ్యాకింగ్ వ్యవహారం కలకలం రేపిన నేపథ్యంలో.. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సాప్ గ్రూపులను సురక్షితంగా ఉంచారు. కేవలం ఎనిమిది రోజుల క్రితమే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్ అయిన సంగతి తెలిసిందే. కోర్టు ఆర్డర్ కాపీలను డౌన్‌లోడ్ చేస్తుండగా గేమింగ్ సైట్‌లోకి దారి మళ్లించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై హైకోర్టు రిజిస్ట్రార్ డీజీపీకి ఫిర్యాదు చేశారు.సైబర్ నిపుణులు ఈ సందర్భంగా ప్రజలకు, ముఖ్యంగా జర్నలిస్టులకు, అధికారులకు కొన్ని ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దు. అపరిచితుల నుంచి లేదా అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు. బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఆధార్/కేవైసీ అప్‌డేట్ కోసం ఏపీకే ఫైల్స్‌ను వాట్సాప్‌లో పంపవని గుర్తించాలి. వ్యక్తిగత డేటాను రక్షించుకోవడానికి ఫోన్లలో సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు

## అంధుల మహిళా క్రికెట్ టీంను అభినందిచిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : అంధుల క్రికెట్ మహిళల టీ20 ప్రపంచ కప్)లో చారిత్రాత్మక విజయాన్ని సాధించిన భారత అంధ మహిళల క్రికెట్ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నేపాల్లో జరిగిన ప్రపంచ కప్ పోటీల్లో భారత జట్టు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, పట్టుదల, స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ విజయం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. ధైర్యం, క్రమశిక్షణ, అజేయమైన స్ఫూర్తి ఉంటే కంటి చూపు లేకున్నా రాణించవచ్చని అంధ మహిళల క్రికెట్ జట్టు మరోసారి నిరూపించిందన్నారు.



# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడతాం :ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా మాత్రమే చేస్తోందని, అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



### కాంగ్రెస్ హామీలు మోసపూరితమైయ్యాయి: రవిచంద్ర

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు స్థానిక సంస్థలలో, ఉద్యోగాలలో, విద్యలో, ఉపాధి రంగాల్లో మరియు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42% రిజర్వేషన్లు ఇస్తామని ఘనంగా ప్రకటించిందని, కానీ అధికారం చేపట్టిన తర్వాత హామీలను అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తోందని రవిచంద్ర అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి, బీసీల అసలు జనాభాను కనీసం 50 లక్షల వరకు తక్కువ చూపించారని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అసత్యం, అవమానం

బీహార్ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ "తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం" అని చేసిన వ్యాఖ్యలు అసత్యమని, ఇది తెలంగాణ బీసీలను అవమానపరిచే ప్రకటనగా నిలిచిందని ఎంపీ రవిచంద్ర అన్నారు.

ఇండియా కూటమి – బీజేపీపై ప్రశ్నలు

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంలో ఇండియా కూటమి లేదా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వాస్తవానికి ఇరువర్గాలకూ సంకల్పం లేదని ఆయన విమర్శించారు. బీసీల రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం చట్టబద్ధమైన పరిష్కారం అత్యవసరమని తెలిపారు.

### పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లు

బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు చట్టబద్ధత కల్పించడానికి పార్లమెంటులో ప్రత్యేక ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు రవిచంద్ర ప్రకటించారు. ఈ బిల్లుతో అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి బీసీల హక్కుల సాధనకు పెద్ద ఉద్యమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

### బీఆర్ఎస్ నేతల ఐక్యాభిప్రాయం

విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు ఏకగ్రీవంగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాన్ని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. సమావేశంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న, వీ. శ్రీనివాస్ గౌడ్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కరీంనగర్ జేడీప్పీ మాజీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కోతి కిశోర్ గౌడ్, అందరూ కలిసి బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, ఉద్యమాన్ని మరింత బలపరిచే దిశగా నిర్ణయం తీసుకున్నారు.




## 39 మందిని కంటి చూపు, మోకాలి నొప్పి ఆపరేషన్ కొరకు మమత హాస్పటల్‌కి చికిత్స నిమిత్తం తరలించిన బి కే ఆర్ ఫౌండేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ వైద్య బృందంచే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా 39 మందిని గుర్తించి ఉచిత కంటి చూపు ,మోకాలి నొప్పి ఆపరేషన్ కొరకు మమత హాస్పటల్ కి చికిత్స నిమిత్తం బస్సులో తరలించిన టీం బికెఆర్ సభ్యులు.ఉచిత వైద్యం చేయించుకున్న డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు బికెఆర్ ఫౌండేషన్ సభ్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తారు.

## సర్వమానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయం: పాల్సనారాజు



హైద్రాబాద్ (వాయిస్ టుడే): యేసు క్రీస్తు చూపిన ప్రేమ మార్గము సర్వమానవాళికి అనుసరణీయమైని కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు రెవరెండ్ పాల్సన్ రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి తార్నాకలోని సౌతాలాలాగూడ బాప్టిస్టు చర్చి సెంటినరీ వేడుకల్లో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక సందేశాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జయప్రకాశ్, డా. జోషప్ ప్రభాకర్, బిషప్ పిపి మోజెస్(ఎంఏ ఎల్ఎల్ బి)ఎ తదితరులున్నారు.

## కేంద్ర హెూమ్ మంత్రి దక్షత 2025 అవార్డ్‌ను అందుకున్న ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌ను అభినందించిన సైబరాబాద్ సీపీ



శేరిలింగంపల్లి, నవంబర్ 24 (వాయిస్ టుడే): ఉత్తమ ప్రతిభ కనబర్చి, కేంద్ర హెూమ్ మంత్రి దక్షత అవార్డును ఇన్స్పెక్టర్ ఉపేందర్ అందుకున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ లో ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న జె. ఉపేందర్, ఈఓ డబ్ల్యూ డీసీపీ ముత్యంరెడ్డితో కలిసి సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిశారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి, ఇన్స్పెక్టర్ ఉపేందర్ ను అభినందించారు. సైబరాబాద్ ఈ.ఓ.డబ్లు ఇన్‌స్పెక్టర్ జె.ఉపేందర్ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక కేంద్ర హెూమ్ మంత్రి దక్షతా అవార్డు–2025కు ఎంపికయ్యారు. భారత తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా (అక్టోబర్ 31)న ఈ పురస్కారం అందుకున్నారు. హత్య కేసుల దర్యాప్తులో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ తొమ్మిది మంది నేరస్తులకు శిక్షపడేలా చేసిన ఇన్స్పెక్టర్ ఉపేందర్, అసాధారణ దర్యాప్తు నైపుణ్యం, అంకితభావం, న్యాయ పరిరక్షణ పట్ల నిబద్ధతను కనబరిచినందుకు ఈ అవార్డును అందుకున్నారు.

## ఘనంగా గంగపుత్రుల వల విసిరే పోటీలు



హైదరాబాద్ :నవంబర్ 24బీ( వాయిస్ టూ డే): ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్రుల వల విసిరే పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి కృషి చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గంగపుత్రుల కుల వృత్తి అన్యాక్రాంతం అవుతుందని, కుల వృత్తి కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలంగాణ గంగపుత్ర మహసభ అధ్యక్షుడు ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బెస్త ఉపేందర్, మెట్టు శివలను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి: రీతిరాజ్, డీసీపీ

శేరిలింగంపల్లి, నవంబర్ 24(వాయిస్ టుడే): మాదక ద్రవ్య రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్ అన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్, కొల్లూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించి డ్రగ్స్, గంజాయి కేసులకు గాను రీతిరాజ్ మాదాపూర్ లోని డీసీపీ కార్యాలయంలో ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్, మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మాదాపూర్ జోన్ పరిధిలో 41కిలోల గంజాయి, 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలం మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మొత్తం మూడు కేసులకు సంబంధించి, మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. 1వ కేసులో, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల విలువ చేసే 1.170గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నారు. అల్ప్రజోలం ను చుట్టూ పక్కల కల్లు దుకాణాలకు సప్లై చేస్తున్న గౌండ్ల బాల మురళి కృష్ణ(38)ను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీ లో ఉన్నట్టుగా తెలిపారు. 2వ కేసులో, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను పట్టుకున్నారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చి వినియోగదారులకు 1 గ్రామకు 10,000 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఎండిఎంఏ డ్రగ్స్ కేసులో హరీష్, సాయి కృష్ణ, సాయి



మణికంఠ ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక లక్ష 50వేల విలువ చేసే 15గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నారు. 3వ కేసులో కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నారు. వెస్ట్ బెంగాల్ నుండి గంజాయి తెచ్చి హైదరాబాద్ లోనీ బీహార్ కి చెందిన కూలీలకు అమ్ముతున్నారని, వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి విక్రయిస్తున్నట్లుగా విచారణలో తేలింది. మిథున్ బర్మాన్, సడెన్ రాయ్, రీజల్ షైక్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 21లక్షల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న వెస్ట్ బెంగాల్ కు చెందిన తపన్ బిశ్వాస్ గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్ మరియు టీమ్ నేతృత్వంలో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన చందానగర్, కొల్లూర్ పోలీసులను, ఎస్ఓటి మాదాపూర్ జోన్ సిబ్బందిని డీసీపీ రీతిరాజ్ అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎస్ఓటి ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి, చందానగర్, కొల్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు విజయ్, గణేష్ పటేల్, ఎస్ఓటి పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి

కుత్బుల్లాపూర్ నవంబర్ 24( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పరిధిలో రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు శ్రీనివాస్ స్వామి అయ్యప్ప స్వామి పడిపూజ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి ఈ కార్యక్రమంలో సోమేశ్ గురుస్వామి కోటి గురుస్వామి వైకుంఠ గురుస్వామి గంగాధర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహెూత్సవానికి ముఖ్య అతిథిగా నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 24( వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహెూత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆహ్వానించిన ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు.



## ఐడిపీఎల్, ఐలా, జిహెచ్ఎంసి మూడు కలసి ఉన్న ఓపెన్ ల్యాండ్‌లో చేత వేసిన వారికి శిక్షించాలి

### ఎమ్మెల్యే కి వినతి పత్రం

కుత్బుల్లాపూర్ నవంబర్ 24(వాయిస్ టుడే) : జగద్గిరిగుట్ట ఆస్బెస్టాస్ కాలనీ లోని ఆనంద్ జే హెచ్ ఏ ఇంటి ముందు అనగా ఐడిపీఎల్, ఐలా, జిహెచ్ఎంసి మూడు కలసి ఉన్న ఓపెన్ ల్యాండ్ లో చేత జమ అవుతుంది అని ఎమ్మెల్యే కి వినుత పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే జిహెచ్ఎంసి సానిటరీ అధికారి మనోహర్ రెడ్డి పంపించడం జరిగింది. అక్కడ చెత్త వేస్తున వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఫైన్ వేయడం వేశారు.తోటి వారికి సహాయం చేయాలని ప్రయత్నించిన ఆస్బెస్టాస్ కాలనీ వాసులు బాల రాజ, రవి కిరణ్, శ్రీకాంత్ , ఆనంద జే హెచ్ ఏ వీరిని జిహెచ్ఎంసి, ఐలా వారు అభినంద్చారు..



## డి పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయ నివాసితులు సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డి పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడి అసోసియేషన్ సభ్యులు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ నివాసితులని ఉద్దేశించి భూపతి రెడ్డి మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా ఇంచార్జ్ మినిస్టర్ శ్రీధర్ బాబు తెలియపరిచి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, జక్కుల మల్లేష్, రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఓబీసీ డిపార్ట్మెంట్ భరత్ గౌడ్, డిపోచంపల్లి డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు సురేష్, జనరల్ సెక్రెటరీ నగేష్ మరియు కమిటీ సభ్యులు, నివాసితులు పాల్గొన్నారు.




## సామాజిక కార్యకర్త బక్క జడ్సన్‌ను బేషరతుగా విడుదల చేయాలి

### పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

హనుమకొండ, నవంబర్ 24: పెన్షనర్ల హక్కుల కోసం, వాటి సాధన కోసం తన వంతుగా కృషి చేస్తున్న బక్క జడ్సన్ ను ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మార్చి 2024 నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉపాధ్యాయ,ఉద్యోగ పెన్షనర్లకు న్యాయంగా రావలసిన పెన్షనరీ బకాయిలు ఈరోజు వరకు (సోమవారం) వరకు చెల్లించబడలేదని, వెంటనే బకాయిలు చెల్లించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ ( ఎస్ జి పి ఎ టి) పక్షాన అక్టోబర్ 27- 10- 2025న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు వందలాది పెన్షనర్లతో ధర్నా/ నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు పంపడం జరిగింది. అయినా ప్రభుత్వం నుండి స్పందన కరువైంది. పెన్షనర్స్ జె ఏ సి ఆధ్వర్యంలో 17-11-2025 నాడు వేలాది పెన్షనర్స్ తో హైదరాబాద్ ఇందిరాపార్క్,ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించినా ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేక పోవడాన్ని పెన్షనర్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత 19 నెలలుగా నేటి వరకు రిటైర్ అయిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు వారికి సంబంధించి రావలసిన పెన్షనరీ బకాయిలు నేటివరకు జమచేయకపోవడం వలన ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 26 మంది పెన్షనర్లు అశువులు బాసారు,ఇంకో 16 మంది పెన్షనర్లు అనారోగ్య కారణాలతో వివిధ హాస్పిటల్ లలో చికిత్స పొందుతున్నారు. వీరంతా కూడా గతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ,మా తెలంగాణ రాష్ట్రం వస్తే ,మా బతుకులు మారిపోతాయి అని జరిగిన ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నవారే.. ఇటీవల రిటైర్ అయిన పెన్షనర్ ల పరిస్థితులు చూసి చలించి ప్రముఖ సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ గత రెండు నెలలుగా అనేక వీడియో లు చేస్తూ, మరణించిన పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడిస్తూ, హాస్పిటల్ లలో చికిత్స పొందుతున్న పెన్షనర్స్ తో మాట్లాడుతూ, మా సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వారు ఈ రోజు పెన్షనర్లకు మద్దతుగా వారి బకాయిలు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వానికి సూచించాలని విజ్ఞప్తి చేయడానికి రాష్ట్ర గవర్నర్ అపాయింట్మెంట్ కొరకు రాజ్ భవన్ వద్దకు వెళ్ళిన క్రమంలో, శాంతియుతంగా గాంధేయ మార్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న బక్క జడ్సన్ ని పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేయడం నీచమైన చర్య అని, పోలీస్ ల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, బక్క జడ్సన్ ని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఎ.రాజేంద్ర బాబు అధ్యక్షులు ఎం వి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, అదనపు ప్రధాన కార్యదర్శి బి నర్సయ్య, ఆర్థిక కార్యదర్శి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 9వ షెడ్యూల్‌ను పెండింగ్‌లో పెట్టి బీసీల గొంతు కోసిన రేవంత్ రెడ్డి

**- తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**- జీవో నెం.46ను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు**




బషీర్ బాగ్, నవంబర్ 24 (వాయిస్ టుడే): రాజ్యాంగంపై ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి షెడ్యూల్ నెం.9ను తీసుకువచ్చి పెండింగ్ లో పెట్టి బీసీల గొంతు కోశారని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. తన జాతి ప్రయోజనాల కోసం పట్టపగలు సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల నుంచి బీసీలను మోసం చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీవో నెం.46ను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరాహార దీక్షలు, రహదారులు దిగ్బంధం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనరల్ స్థానాల్లో బీసీలను పోటికి నిలబెట్టాలని, డెడికేటెడ్, సుదర్శన్ రెడ్డి కమిషన్ ల నివేదికలను బహిర్గతం చేయాలని, ప్రజా ప్రతినిధుల ఇండ్లను శాంతియుతంగా ముట్టడించి, వారిని దిగ్బంధం చేయాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు విశ్రమించరాదని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో నెం.46ను తీసుకువచ్చారని, కేవలం రూ.3 వేల కోట్ల కోసం రెండున్నర కోట్ల మంది బీసీలకు అన్యాయం చేశారని, లక్షల కోట్ల భూకుంభకోణాలను పట్టించుకోకుండా బీసీలను అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని విమర్శించారు. జీవో నెం.9ను కోర్టు కొట్టివేయలేదని, తీర్పు బీసీలకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉందని, ధర్మం, సత్యం బీసీల పక్షాన ఉందన్నారు. ఇంతలోనే జీవో నెం.46ను తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. బీసీలు న్యాయం కోసం చేసే పోరాటానికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికైనా బీసీలు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలతో కలిసి ఐక్యంగా 42 శాతం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని, లేకపోతే బానిసత్వంలో బ్రతకవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డా.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, టి.రాజ్ కుమార్, బీసీ సంఘ నాయకులు జి.అంజి, రాజేందర్, అనంతయ్య, పి.సతీష్, మీనగ గోపి, సిద్ధేశ్వర్, పి.రామకృష్ణయ్య, అంజలి, భూమన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షునిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శనివారం నియమించింది. ఈ మేరకు ఎఐసిసి అధిష్టాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసింది.

## అందెశ్రీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**మంద కృష్ణ మాదిగ**

**అందెశ్రీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ అధినేత**



సికింద్రాబాద్, నవంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కవి, రచయిత, గాయకుడు అందెశ్రీ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ మేరకు సోమవారం లాలపేట్ లోని అందెశ్రీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డిల్లీ పర్యటనలో ఉన్నందున అందెశ్రీ అంత్యక్రియలకు హాజరు కాలేకపోయానని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం మీద , సంస్కృతి మీద అనువణువున అవగాహన కలిగిన ఉన్న కవుల్లో అందెశ్రీ ఒకరనీ,సహజమైన కవిత్వంతో అనేక పాటలు రచించి ప్రజల పక్షాన నిలిచారనీ, ముఖ్యంగా ఆధునిక కాలంలో మానవీయ విలువలు కనుమరుగుతున్న సందర్భంలో అందెశ్రీ రచించిన పాట ప్రతి మనిషిలో ఉన్న మానవత్వాన్ని, ప్రతి మనిషిలో అంతర్లీనంగా ఉన్న నిజమైన మనిషిని తట్టి లేపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ, దరువు ఎల్లన్న, జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ, ఇటిక శ్రీకిషన్ మాదిగ, కొండ్రుపల్లి శివకుమార్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, స్థానిక వినోదభానగర్ నాయకులు నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 42% బీసీ రిజర్వేషన్ల అమలుపై తీవ్ర ఆందోళన

### బషీర్‌బాగ్‌లో రాష్ట్ర బీసీ జేఏసీ సమావేశం

హైదరాబాద్ (వాయిస్ టుడే): రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య అధ్యక్షతన, బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి అడిటోరియంలో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. పంచాయతీ ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, కులగణన వివరాల ప్రకటింపు, ప్రభుత్వ వైఖరి వంటి ప్రధాన అంశాలపై నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

46వ జీవోతో పంచాయతీ ఎన్నికలు పూర్తిగా వ్యతిరేకం: ఆర్. కృష్ణయ్య

చైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన 46వ జీవోను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పార్టీ గుర్తులు లేకుండా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో శాస్త్రీయంగాచట్టబద్ధంగా42% బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడం సరైంది కాదని హెచ్చరించారు.

అవసరమైతే కోర్టుల్లో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేస్తామని చెప్పారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతుందని స్పష్టం చేశారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు తప్పనిసరి: వకులాభరణం కృష్ణమోహన్

మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ ప్రకారం అఖిల పక్షాలతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, రాష్ట్రపతిని కలవాలని సూచించారు.

బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరాన్ని చెప్పారు. అవసరమైతే ఢిల్లీని దిగ్బంధించే స్థాయిలో ఉద్యమం చేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు.

మాట తప్పి బీసీలను మోసం చేయడం "దుర్మార్గం" అని తీవ్రంగా విమర్శించారు.

**బీసీ జనాభాకు తగ్గట్టుగా నిజమైన వాటా కేటాయించాలి: కొండ దేవయ్య**

రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ..బీసీ జనాభా శాతం ప్రకారం మంత్రివర్గం, నామినేటెడ్ పోస్టులు, ఉద్యోగాలు, ఉపాధి, విద్యా రంగాల్లో సముచిత భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

బీసీల వాటాకు అనుగుణంగా బడ్జెట్‌లో కోటా కేటాయింపులు తప్పనిసరిగా పెంచాలని సూచించారు. అలాగే, కులగణనలో నమోదైన కులాల వారీగ జనాభా వివరాలను ప్రభుత్వం పారదర్శకంగా ప్రకటిస్తేనే, జనాభా దామాషాతో అసలు వాటా అందరికీ న్యాయంగా దక్కుతుందని స్పష్టం చేశారు.

**బలహీన జీవోలతో రిజర్వేషన్లు అమలు అసాధ్యం: పొలాస నరేందర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పోలాస నరేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన బలహీన జీవోల కారణంగా రిజర్వేషన్ల అమలు పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలకు పార్టీ పేరుతో 42% రిజర్వేషన్లు ఇస్తామనడం విడ్డూరం అని విమర్శించారు.

సమావేశంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు ఈ సమావేశంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు:

ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్ - గ్రేటర్ హైదరాబాద్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు గంగుల అంజలి యాదవ్ %-% మహిళా అధ్యక్షురాలు

పోలాస వాసు %-% రాష్ట్ర కార్యదర్శి అనేక బీసీ జేఏసీ నేతలు, కుల సంఘాల ప్రతినిధులు బీసీ హక్కుల కోసం మరింత ఉధృతమైన ఉద్యమానికి నిర్ణయం సమావేశం చివరగా, నేతలు రిజర్వేషన్ల సాధన కోసం కఠినమైన ఆందోళన, రాజకీయ ఒత్తిడి, న్యాయపోరాటం వంటి విస్తృత కార్యక్రమాలను త్వరలో ప్రకటించాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.










## ఓయూ సమగ్ర అభివృద్ధికై ఏబీవీపీ విద్యార్థి సమాలోచన సభ

**అధునాతన ఆక్స్ఫర్డ్ కాద్నునా బండాగారమైన నలంద కావాలి**

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**

సికింద్రాబాద్, నవంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ సమగ్ర అభివృద్ధికై విద్యార్థి సమాలోచన సభ పేరుతో ఏబీవీపీ ఓయూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియం లో సభ నిర్వహించారు. ఈ సభలో విద్యార్థి నాయకులు,విద్యార్థులు యూనివర్సిటీ అభివృద్ధి సమాలోచనపై మాట్లాడారు. గత 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వం దృష్టి సారించక విశ్వవ్యాప్త విద్యాలయం ఉస్మానియా నిర్వీర్యపోయిందనీ, కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని పర్యటించి 1000 కోట్లు కేటాయిస్తాననడం విద్యార్థి పరిషత్ నాయకులు విద్యార్థులు స్వాగతిస్తున్నాంమన్నారు. కానీ ఉస్మానియా యూనివర్సిటీ ని ఆక్స్ఫర్డ్, స్టాన్ఫోర్డ్, హార్వర్డ్ యూనివర్సిటీలతో పోల్చడం కన్నా వాటి లాగ అభివృధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. 80 దేశాలకుపైగా అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇస్తూ, దక్షిణ భారత దేశంలోనే అతిప్రాచినమైన యూనివర్సిటీ గా వెలుగొందితూ, విద్యాభ్యాసానికి దిక్సూచిగా ఉన్నటువంటి ఉస్మానియా యూనివర్సిటీ, నలంద, తక్షశిలా విశ్వవిద్యాలయాల ్ఞన బండాగారంగా తీర్చిదిద్దేందుకు ముందు ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ తో మొదలుపెట్టి ప్రతి డిపార్ట్మెంట్ లో అధునాతన హంగులతో క్లాస్ రూమ్ నుండి మొదలుకొని లాబ్ ఎక్విప్మెంట్స్, కాలేజ్ బిల్డింగ్స్, హాస్టల్ బిల్డింగ్స్, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్స్ మాత్రమే కాకుండా %ూ×% టెక్నాలజీతో పోటీపడుతున్న ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ప్లేస్మెంట్స్ కల్పించాలన్నారు. యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు రూపాయి ఖర్చు లేకుండా హాస్టల్, మెస్ వసతులు కల్పించాలని, టీ హబ్ లాగే ఓయూ హబ్ స్థాపించాలని, సాఫ్ట్వేర్ రంగంలోనూ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనివర్సిటీ అధికారులు తమకు నచ్చిన వారి సలహాలతో తయారు చేసిన డిపిఆర్ ని కాకుండా విద్యార్థులందరిని భాగస్వామ్యం చేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి ఎజెండాతో విద్యార్థి పరిషద్ తయారు చేసిన డిపిఆర్ ని కూడా పరిగణలోకి తీసుకోవాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 1000 కోట్లు ఇవ్వకపోతే విద్యార్థి పరిషద్ ఉద్యమానికి ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలియజేశారు.

# రైల్వే సాంకేతిక పురోగతికి ఇస్రో సహకారం కొనసాగుతుంది

**ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్**

**ఘనంగా ఇరిసెట్ 68 వ వార్షికోత్సవ వేడుకలు**

సికింద్రాబాద్, నవంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రైల్వేకు అవసరమైన సాంకేతిక పురోగతుల అమలు కోసం ఇస్రో, భారత రైల్వేల మధ్య అనేక సహకారాలు కొనసాగుతాయని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ అన్నారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్లో ఇండియన్ రైల్వేస్ ప్రముఖ కేంద్రీకృత శిక్షణ సంస్థ అయిన ఇండియన్ రైల్వేస్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్స్ ( ఇరిసెట్) 68వ వార్షికోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైళ్లను సురక్షితంగా నడపడానికి కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా అవసరమని, అందుకు అవసరమైన కమ్యూనికేషన్ ను అందించే అనేక ఉపగ్రహాలను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిందని చెప్పారు. సాంకేతిక పురోగతితో పాటు భారత రైల్వే నెట్వర్క్లోని అన్ని రైళ్లకు సంబందించిన రియల్ టైమ్ పర్యవేక్షణ త్వరలో సాకారమవుతుందన్నారు.. భారత రైల్వేలు, ఇస్రో అనేక సారూప్య తలపై ఉమ్మ డిగా దృష్టిసారించాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇస్రో సాధించిన అనేక విజయాలను గురించి తెలియజేశారు. వాటిలో భారతదేశం చంద్రునిపై ఉత్తమ కెమెరాను కలిగి ఉండటం, చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన మొదటి దేశం కావడం ఒకటిగా ఆయన తెలిపారు. రైల్వే బోర్డు చైర్మన్ ,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కు మార్ తన వర్చువల్ ప్రసంగంలో రైలు కార్యకలాపాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అధికారులు, సూపర్ వైజర్లలో సురక్షితమైన పని అలవాట్లను పెంపొందించాలని



అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, భారతీయ రైల్వేలలో సిగ్నలింగ్, టెలికమ్యూ నికేషన్ ఆస్తులపై విశ్వసనీయతను మెరుగు పరచడంలో కార్మిక శక్తి , బహుళ నైపుణ్యాభివృద్ధి, నైపుణ్యాలను అందించడంపై చొరవ తీసుకోవాలని సంస్థను కోరారు. ఉత్పాదకతను మెరుగుపరచడానికి, రైలు కార్యకలాపాలలో భద్రతను పెంచడానికి శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవడంపై గల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఇరిసెట్ డైరెక్టర్ జనరల్ శరద్ కుమార్ శ్రీవాస్తవ శిక్ష ణ, సాంకేతిక సామర్థ్యం , జాతీయ సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో ఇరిసెట్ ఈ సంవత్సరం సాదించిన విజయాలపై వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సంవత్సరం ఇన్స్టిట్యూట్ రికార్డు స్థాయిలో 8462 మంది శిక్షణార్థులకు 81407 శిక్షణా రోజుల ఉత్పాదకతతో 310 శిక్షణా కోర్సులను నిర్వహించి శిక్షణ ఇచ్చింది. దీనితో ప్రారంభం నుండి మొత్తం 1.20 లక్షల కు పైగా శిక్షణార్థులు శిక్షణ పొందారు. కవాచ్ - ఇండియాస్ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఎ.టి.పి) వ్యవస్థపై శిక్షణ సంస్థ ప్రధాన కార్యక్రమంగా కొనసాగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు అదనపు సభ్యులు రాజేష్ కుమార్ పాండే శైలేష్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులు, అధ్యాపకులు ట్రైనీ అధికారులు ల్గొన్నారు. ఈ సంవత్సరంలో ఇనీషియల్ కోర్సులలో అగ్రస్థానంలో నిలిచిన ట్రైనీలకు డాక్టర్ వి. నారాయణన్ బహుమతు లను అందజేశారు. ఈ సందర్భంగా సాంకేతిక పత్రిక జ్ఞాన్దీప్ విడుదల చేశారు.



## కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన గ్రామ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 24 బీ మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా చీరల పంపిణీ కొనసాగుతుంది. సోమవారం మండలంలోని విలాసాగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలే కొమురయ్య ,కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అనిల్ , కార్యదర్శి, మహిళా సంఘం సిఎ లు మహిళా సంఘ సభ్యులు ఉన్నారు

## చెక్ డ్యామ్ ధ్వంసంపై విచారణ జరుగుతుంది

### - మీడియా సమావేశంలో ఏ సి పి మాధవి



జమ్మికుంట నవంబర్ 24 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ ఏసీపీ మాధవి అత్యవసర మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల సంచలనం సృష్టించిన తనుగుల చెక్ డ్యాం ధ్వంసం ఘటనపై జరుగుతున్న విచారణ పురోగతిని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ... సుమారు మూడు కోట్ల రూపాయల విలువ చేసే తనుగుల చెక్ డ్యాం ధ్వంసం కావడంపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్... సాధారణంగానే కొట్టుకుపోయిందా? లేక ఎవరైనా కుట్రపూరితంగా ధ్వంసం చేశారా? అనే రెండు ప్రధాన కోణాలలో దర్యాప్తు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి, పోలీసులు ఇప్పటికే పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీపీ మాధవి వెల్లడించారు. చెక్ డ్యాం ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దర్యాప్తుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

# మాటలు కాదు.. చేతల్లో పనితనాన్ని చూపండి

## మంత్రి పొన్నంపై బిఆర్ఎస్ మండిపాటు

చిగురుమామిడి, నవంబర్ 24 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, మండలంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీఓ కిరణ్కు వినతిపత్రం అందజేశారు.

జిల్లా బిఆర్ఎస్ నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రేకొండ-ఎగ్లాస్పూర్ రోడ్డుకు రూ.2.10 కోట్లు, ఉల్లంపల్లి-సుందరగిరి రోడ్డుకు రూ.2.20 కోట్లు, రామంచ-ముదిమాణిక్యం రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శిలాఫలకాలు ఏర్పాటు చేసి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందని తెలిపారు. ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరైన రూ.2.50 కోట్లతో నిర్మించాల్సిన మౌలిక సదుపాయాలు, కుల సంఘాల భవనాలు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇందుర్తి%-%కోహెడ కల్వర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భారీ అవినీతి



చోటుచేసుకుందని ఆరోపించిన ఆయను మహిళా గ్రూపుల సభ్యులకు మాత్రమే చీరలు ఇస్తే, మిగతా మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశాం, ఇప్పుడు అదే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి, పెండింగ్లో ఉన్న పనులు మరియు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ... రేకొండ-ఎగ్లాస్పూర్ రోడ్డు పనులు ఆగిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే గ్రామస్తులతో కలిసి మంత్రి పొన్నం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. పనులు పూర్తి చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ పెనుకుల తిరుపతి, జక్కుల రవి, సన్నీల వెంకటేశం, మిట్టపల్లి మల్లేశం, కృష్ణమాచారి, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, అనుమాండ్ల సత్యనారాయణ, శివ ప్రసాద్, షిరాజ్, పిల్లి వేణు, కొమ్ము కొమురయ్య, మక్బూల్ పాషా, సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముత్తిరెడ్డి గూడెం రైల్వే అండర్ బ్రిడ్జ్ సాధించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి పాలభిషేకం

### - టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య


యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి జిల్లాకు చెందిన భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు తొలగిస్తూ అండర్ ప్రాసెస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు భువనగిరి నియోజకవర్గం శాసనసభ్యులు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,సహకారంతో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రైల్వే శాఖ మంత్రితో పార్లమెంట్లో చర్చించి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయడం జరిగిందని, అందుకు కృతార్థులమని టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య అన్నారు. దీనివల్ల రైల్వే గేటు పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు గంగసాని పల్లి, గొల్ల గుడిసెలు, ముత్తిరెడ్డిగూడెం,బస్వాపురం యాదాద్రి టెంపుల్ పరిసర ప్రాంతాల ప్రజలు.. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ నేను గ్రామ శాఖల వినతి పత్రాలతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సహాకారంతో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పార్లమెంట్లో చర్చించి ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు వద్ద ప్రయాణికుల ఇబ్బందులను గమనించి అండర్ ప్రాసెస్ బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు కావడంతో, ఆర్ఓ బ్రిడ్జి కొరకు రైల్వే జీఎం ప్రత్యేక సర్వే చేసి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విధుల మంజూరు కొరకు నాకు వదిలేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ఘట్కేసర్ నుంచి వంగపల్లి వరకు ఎంఎంటీఎస్ రైల్వే పనులు చురుకుగా కొనసాగుతున్నాయి దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి శరవేగంగా చెందుతుందన్నారు. మా గ్రామ ప్రజల తరపున నాయొక్క ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేయడం జరుగుతుందని పులిగిల్ల బాలయ్య అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని ప్రవీణ్ కుమార్, ముత్తిరెడ్డిగూడెం మాజీ ఎంపీటీసీ లు కొండ అబ్బయ్య, జక్కుల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్,కొండ స్వామి, బొడుసు రాజు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గోన్నారు.




## పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి (ఖనీ) వన్ టౌన్ స్టేషన్ సందర్శించారు

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదు: పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఐపిఎస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ ను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐలని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.

## శివాలయ కమిటీకి నూతన అధ్యక్షుడిగా ముప్పిడి విక్రమ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



చిగురుమామిడి, నవంబర్ 24 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలం చిన్నముల్కనూరు గ్రామంలో ఉన్న శివాలయ కమిటీకి సోమవారం నాడు గ్రామ ప్రజల సమక్షంలో నూతన నియామకాలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ గౌరవ అధ్యక్షులుగా గజ్జల రాములు, కమిటీ అధ్యక్షులుగా ముప్పిడి విక్రమ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కయ్యం సుధాకర్, కార్యదర్శిగా బరిగల సదానందం, కోశాధికారిగా బుర్ర తిరుపతి గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా బరిగల మధుకర్, జెట్టి తిరుపతి, పైడిపల్లి సంపత్ గౌడ్, మర్రి శ్రీనివాస్, బూత్కూరు శంకర్, గట్టు రమేష్, మర్రి కొమరయ్య, పైడిపల్లి సతీష్ గౌడ్, కయ్యం మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ముప్పిడి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, “శివాలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తాం” అని తెలిపారు. అలాగే రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

ఇల్లందకుంట నవంబర్ 24 (వాయిస్ టుడే): సోమవారం రోజు శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిని చేశారు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దేవస్థానం చైర్మెన్ రామారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు సైతం కొలువుదీరుతారంట అని, కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన "ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ రామారావు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితేల ప్రణవ్ ఆదేశాల మేరకు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పావలా వడ్డీకే రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సురేష్,మాజీ ఉప సర్పంచ్ రవి, ఏపీఎం స్వామి, సీసీ జనార్ధన్, సి ఏ లు లావణ్య,సుజాత గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం అమలు చేయాలి బీసీ జేఏసీ డిమాండ్

హుజురాబాద్ నవంబర్ 24 (వాయిస్ టుడే): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో చట్ట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ సాధన క్రమంలో సోమవారం రోజు హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరము అంబేద్కర్ కూడలి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ బిల్లును తాము ఆమోదించినప్పటికీ కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో ఆమోదించనందున తాము పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామనడం పట్ల ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం తాము కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్ట ప్రకారము సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ చట్ట ప్రకారం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే తమ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు ఉపాధ్యక్షులు ఓడ్నాల ప్రభాకర్, ఎర్ర బొజ్జ నారాయణ, ఆళ్ళ కేశవులు, సాదుల రవీందర్, చల్లూరి రఘుచారి, రావుల సురేందర్, నడిగోటి రమేష్, వన్నాల శివాజీ, సహాయ కార్యదర్శి ఇప్పకాయల సాగర్, గోస్కుల మధుకర్, మామునూరి ప్రవీణ్, మహిళా కార్యదర్శి గోస్కుల నాగమణి, బీసీ జేఏసీ లీగల్ అడ్వైజర్ కామణి సమ్మయ్య న్యాయవాది, ప్రచార కార్యదర్శి భారత రజనీకాంత్, గరవేణి శ్రీకాంత్, జూపాక ఓదెలు, కర్ణాకర్ ప్రజా సంఘాల నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ సంఘాల నేతలు మాడుగుల ఓదెలు ఎర్ర శ్రీధర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## 11వ శతాబ్దం బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని దర్శించుకున్న టాలీవుడ్ హీరోయిన్ దివి

చేవెళ్ల...నవంబర్ 24(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెయ్యి ఏండ్ల క్రితం నాటి మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని సోమవారం టాలీవుడ్ హీరోయిన్, బిగ్ బాస్ ఫేమ్ దివి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆమె దర్శనాంతరం అర్చకులు ప్రమోద్ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ దయాకరరాజు, సభ్యుడు గోపాల్ ఉన్నారు.





# గన్నవరంలో జాతీయ రహదారి వెంబడి ఆక్రమణల తొలగింపు - రోడ్డు భద్రతకు చర్యలు

### గన్నవరం పంచాయతీ కార్యదర్శి ఏస్. చెన్న కేశవరావు

గన్నవరం నవంబర్ ( వాయిస్ టుడే ప్రతినిధి ) బీ కృష్ణాజిల్లా గన్నవరం మండలం, గన్నవరంలో ఇటీవల కాలంలో జాతీయ రహదారిపై ప్రధాన రహదారులపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గన్నవరం పంచాయతీ పరిధిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గన్నవరం పంచాయతీ కార్యదర్శి ఏస్. చెన్న కేశవరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది బృందం, జాతీయ రహదారి నుండి మొదలుపెట్టి గన్నవరం పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను శాంతియుతంగా తొలగించారు. ఈ సందర్భంగా, పంచాయతీ కార్యదర్శి చెన్న కేశవరావు మాట్లాడుతూ, "ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత. ఆక్రమణల కారణంగా రహదారులు ఇరుకుగా మారి, పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఈ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాం, అని తెలిపారు. ఈ ఆక్రమణల తొలగింపు ప్రక్రియకు పూర్తి సహకారం అందించిన పోలీస్ శాఖకు చెన్న కేశవరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు, వ్యాపారులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని, భవిష్యత్తులో రహదారులపై ఎలాంటి ఆక్రమణలకు పాల్పడకూడదని పంచాయతీ కార్యదర్శి కోరారు.



## మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతిలో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల ...నవంబర్ 24(వాయిస్ టుడే)షాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మరియు చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మండలాలకి సంబంధించిన మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని మహిళలకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి మహిళలకు పంపిణీ చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, నాయకులు ఆగి రెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, చెన్నయ్య, ప్రతాప్ రెడ్డి, కాజా మియా, రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిషోర్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్, సూర్య అధికారులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యవర్గ, ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్.

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్ల సుభాష్ నగర్ సిపిఐ భవనంలో జిల్లా కార్యవర్గ, ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం సోమవారం రోజు సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో సిపిఐ అభ్యర్థులు, అదే విధంగా వార్డు మెంబర్ లు పోటీలో ఉంటారని తెలిపారు. అదేవిధంగా గతంలో వేములవాడ సిరిసిల్ల ప్రాంతంలో సర్పంచుల నుండి వాడ మెంబెర్ నుండి ఎమ్మెల్యే వరకు పోటీ చేసినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉన్నదని అదేవిధంగా డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరుగుతున్న 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని డిసెంబర్ 23 లో వేములవాడ నుండి సిరిసిల్ల లక్ష్మీపురం వరకు 100 బైకులతో జయంతి 100 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, కెవి అనసూర్య, తిరుపతి రెడ్డి, మంద అనిల్, సామనపల్లి మల్లేశ%శీ%,వడ్డేపల్లి లక్ష్మణ్, కూర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కలలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందంబీ వేములవాడ



వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని తిప్పాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని ఈ రోజు గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని గారు పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి ఏడు సంవత్సరముల జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 24: పోక్సో కేసులో వ్యక్తికి 7 ఏడు సంవత్సరాలు ఖైదీ 3 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి బూర్గంపాడ్ మండలం, సారపాక గాంధీనగర్ కు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయినీ అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు పై 2020 /12/09 వ తేదీన అగాయిత్యం చేయగా అట్టి విషయం పైన బూర్గంపాడ్ పోలీస్ వారికి 2020/12/12 న ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . బాలకృష్ణ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కే. ఆర్. కే. ప్రసాద్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. కల్తీ వెంకటేశ్వర్లు పై నేరం రుజువు కాగా, సెక్షన్ 9(1), రెడీ విత్ సెక్షన్ 10 ఫోక్సో యాక్ట్ ప్రకారం ఏడు సంవత్సరములు , భారత శిక్షా స్మృతి 354(బి) ప్రకారం మూడు సంవత్సరములు, భారత శిక్షాస్మృతి 452 ప్రకారం మూడు సంవత్సరములు జైలు శిక్ష, మూడు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలె ననియు, మూడు సెక్షన్లకు ఒక్కొక్క వేయి రూపాయల జరిమానా చొప్పున మొత్తము రూ .3000/- జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల, మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. మహమ్మద్ అక్రమ్ లు సహకరించారు.

## గురుకుల పాఠశాలలో దారుణం విద్యార్థినులను చితకబాదిన పీఈటీ టీచర్

రామకృష్ణాపూర్ నవంబర్ 24 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బంగారు ఆభరణం తీసి ఉంటారనే అనుమానంతో విద్యార్థినులను చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో హిందీ టీచర్ కు సంబంధించిన బంగారు ఆభరణం శనివారం ఆఫీస్ రూమ్ లో దొంగతనానికి గురైంది అంటూ 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినులు తీసి ఉంటారనే అనుమానంతో పి.ఈ.టి టీచర్ కు కంప్లైంట్ చేయడంతో విచారణ పేరుతో వారిని చితక బాధింది. ఈ విషయం విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు రోధిస్తూ తెలుపగా సోమవారం వారి తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి నిరసన తెలిపారు. పి.ఈ.టి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే గురుకుల పాఠశాలలో పూర్తి విచారణ చేపట్టాలని మంచిర్యాల డి సి ఓ రమ కళ్యాణి, జోనల్ ఆఫీసర్ పీహెచ్ గిరిజ, ఎంక్వైరీ ఆఫీసర్ కె.మహేశ్వర రావు లకు ఆదేశాలు జారీ చేయగా వారు వచ్చి పిల్లలను వారి తల్లిదండ్రులను టీచర్లతో విడివిడిగా సమావేశమై నిజా నిజాలను అడిగి తెలుసుకొని ఒక నివేదిక తయారు చేశారు. పోయింది అనుకున్న బంగారు ఆభరణం ఆదివారం ఉదయం దొరికిందని ఈ విషయంపై పూర్తి విచారణ చేపట్టామని,తయారు చేసిన పూర్తి నివేదికను పై అధికారులకు అందిస్తామని వారు అన్నారు.





## చెకుముకి పోటీల్లో సత్తా చాటిన గన్నవరం స్రవంతి హై స్కూల్ విద్యార్థులు

కృష్ణా జిల్లా–గన్నవరం: కృష్ణాజిల్లా,మచిలీపట్నం, జిల్లా స్థాయిలో ఆదివారం మచిలీపట్నంలోని రామకృష్ణ హై స్కూల్ నందు నిర్వహించిన 'చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్' పోటీలలో గన్నవరం స్థానిక స్రవంతి హై స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

విజేతలు స్థానాలు: స్థానం విద్యార్థి పేరు తరగతి ప్రథమ స్థానం

వై.యశ్వంత్ పవన్ 10వ తరగతి, సి.హెచ్.రిత్విక్ 9వ తరగతి , బి.దినేష్ 8వ తరగతి , తృతీయ స్థానం , బి.తన్మయి 10వ తరగతి , ఆర్.శ్రవణ్ 9వ తరగతి, వి.వాసంతి 8వ తరగతి.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు (వై.యశ్వంత్ పవన్, సి.హెచ్.రిత్విక్, బి.దినేష్) వచ్చే నెల డిసెంబరు 21, 22, 23 తేదీల్లో కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ విజేతలను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ విద్యార్థులు విజయం సాధించి పాఠశాల కీర్తిని పెంచాలని ఆకాంక్షించారు. విజేతలను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓబులాపూర్ విద్యార్థులకు అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 24 : రాజన్న సిరిసిల్ల జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ఏఎస్ఐ ప్రమీల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ.. బాలబాలికలందరూ క్రమశిక్షణతో ఉండి బయట వాతావరణం లో సైబర్ క్రైమ్స్ వంటి నేరాలకు బలికాకూడదని అలాగే పాఠశాలలో విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాల పట్ల శ్రద్ధ వహిస్తూ జీవితాల్లో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండి ఉపేందర్ ఉపాధ్యాయ బృందం అలాగే జిల్లా షీ టీం బృందం ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజలి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టిన హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి

### మూలమలుపుల వద్ద ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించిన పోలీస్ అధికారులు

హుస్నాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ మరియు చుట్టుప్రక్కల రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను గుబురుగా ఉన్న ముళ్ళ పొదలను రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగింపు చర్యలు చేపడుతున్నట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.సోమవారం, మండలంలోని పోతారం(ఎస్) – మీర్జాపూర్ రోడ్డులో రోడ్డు మార్గానికి అడ్డుగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్, పోలీస్ సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా తయారై, ఎదురుగా వచ్చే వాహనాలు వాహనదారులకు కనిపించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రమాదాల తీవ్రత అధికమైతే మృత్యువాత పడుతున్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు అన్నారు. ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి తరలించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్,కానిస్టేబులు సంపత్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు గౌరవిస్తుంది

### డిసిసి ఉపాధ్యక్షుడు ఎండి ముల్తానీ

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం నవంబర్ 24బీ మచ్నూర్ గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ముల్తానీ అన్నారు. సోమవారం నాడు ఝరసంగం మండలంలోని మచ్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ మహిళలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుబడి తక్కువైంది... కొనుగోలు పరిమాణాన్ని 9 క్వింటాళ్లకు పెంచండి





### కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పత్తి రైతుల వినతి
### సంజయన్నా...దేవుడిచ్చిన అన్నవు నువ్వు
### మీ సాయం జన్మలో మర్చిపోలేను
### బండి సంజయ్ ను కలిసి క్రుతజతలు తారవ్వ

హుస్నాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎంపీ నిధుల ద్వారా కోటిన్నర పరికరాలను అందించి వాటిని ఈరోజు ప్రారంభించారు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు పరిమాణాన్ని 7 నుండి 9 క్వింటాళ్లకు పెంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పత్తి రైతులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈరోజు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చిన బండి సంజయ్ ను పత్తి రైతులు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు.

వాతావరణ పరిస్థితులు, నీటి సమస్యలు, మార్కెట్ అస్థిరతవల్ల తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ తరుణంలో ఎకరాకు 7 క్వింటాళ్లను మాత్రమే పత్తిని కొనుగోలు చేసేలా సీసీఐ నిర్ధారించడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పత్తి రైతుల సంక్షేమం కోసం చొరవ తీసుకుని తక్షణమే సీసీఐ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయంపై సీసీఐ అధికారులు, సంబంధిత శాఖ మంత్రి ద్రుష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. మరోవైపు హుస్నాబాద్ ఆసుపత్రికి వచ్చిన బండి సంజయ్ ను ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పండించిన వడ్లన్నీ కొట్టుకుపోవడంతో కన్నీరు మున్నీరైన రైతు తారవ్వ కలిశారు. తారవ్వకు నష్టం జరిగిందని తెలిసిన వెంటనే బండి సంజయ్ ఆరోజు ఢిల్లీ నుండి తారవ్వకు ఫోన్ చేసి బాధపడొద్దని తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిస్తున్నట్లు భరోసా ఇచ్చారు. ఆ మరుసటి రోజే బీజేపీ నేతల ద్వారా తారవ్వకు రూ.50 వేల సాయం అందించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ను కలిసిన తారవ్వ 'సంజయన్నా...దేవుడిచ్చిన అన్నవు నువ్వు. మీ సాయం జన్మలో మర్చిపోలేను. ఆరోజు పంట నష్టపోయి పుట్టెడు దు:ఖంలో ఉంటే ఫోన్ చేసి భరోసా ఇచ్చినవ్. సాయం చేసినవ్. నువ్వు నిండా నూరేళ్లు సల్లగా ఉండాలి."అని క్రుతజతలు తెలిపారు.




## అర్హులైన ప్రతి మహిళకు మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

### ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్
### ఝరాసంగం స్థానిక తాసిల్దార్ తిరుమల రావు
### ఐకేపి ఏపీఎం ఝరాసంగం భాగయ్య.

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం (నవంబర్ 24): ఝరాసంగం మండల కేంద్రమైన శ్రీ శక్తి భవనంలో సోమవారం రోజున ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంతన్న కానుకగా గ్రామ మహిళా సంఘం సభ్యులను ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యకమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కోటి మంది మహిళలకు చీరలు అందించడం మహిళల సాధికారతే లక్ష్యంగా, వారిని కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని అదే దిశగా ప్రజాపాలన కోనసాగుతుందని ప్రతి మహిళా సంఘం ఉన్న సభ్యులకు చీర అందనుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ సర్వీస్, రేషన్ కార్డులు, ఉచిత రేషన్ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాల్ని ప్రారంభించి మహిళల ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్. స్థానిక తాసిల్దార్ తిరుమల రావు. ఐకేపీ ఏపీఎం భాగయ్య. సీసీ తుక్కమ్మ.ఆలయ కమిటీమీబార్ మల్లయ్య స్వామి. రాజేందర్ సింగ్. ఆత్మ కమిటీ మీబార్ బక్కప్ప పాటిల్. అశ్రఫాల్లి ఎండీ. అన్సర్. సిహెచ్ దత్తు.డిడిస్.నర్సిములు. వాహిద్అల్లి. డీలర్ సంగాన్నపాటిల్. చంద్రప్ప. ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఫాకరోద్దీన్ ఐకేపీవీవోఏ మొహమ్మద్ బి. నాగరాణి. ఎండీ సోఫియోద్దీన్. మహిళా సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో పెద్ద అవుటపల్లి





కృష్ణా జిల్లా-గన్నవరం బీ కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం,పెద్ద అవుటపల్లి గ్రామంలో జోసెఫ్ తంబి గుడి వెనక రోడ్డు, డ్రైనేజీ వసతులు లేక స్థానిక ప్రజలు,భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రామ పంచాయతీ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని ముఖ్య ప్రాంతాలైన బాబు హొటల్ పక్కన ఉన్న రోడ్డు,జోసఫ్ తంబి గుడి వెనుక వైపున ఉన్న రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది.ఈ దారికి డ్రైనేజీ వ్యవస్థ అసలే లేదు. దీంతో మురుగునీరు మొత్తం రోడ్డుపై నిలిచి, అడుగు తీసి అడుగు వేయడానికి వీలులేని బురద కూపంగా మారిపోయింది. భక్తులు ఈ రోడ్డు మీదుగా జోసఫ్ తంబి గుడికి వెళ్లాల్సి ఉండటంతో, ప్రతి శనివారం, ఆదివారాల్లో వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఈ దారి పెద్ద శాపంగా మారింది. బురదను దాటుకుంటూ వెళ్లలేక వృద్ధులు, మహిళలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నిలిచిన మురుగు కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడింది. గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంపై గ్రామ ప్రజలు ఈ సమస్యపై పెద్ద అవుటపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి పదేపదే ఫిర్యాదులు చేశారు. కానీ, పంచాయతీ సిబ్బంది ఒక్కరూ కూడా ఈ రోడ్డు సమస్యను పట్టించుకోలేదు. ఫిర్యాదులను చెత్తబుట్టలో పడేసి, తమ విధులను నిర్లక్ష్యం చేశారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే జోక్యం, కలెక్టర్ స్పందన అవసరమని, ?ప్రజా సమస్యలను గాలికొదిలేసిన పంచాయతీ తీరుపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు ఈ తీవ్రమైన సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని జోక్యం చేసుకుని, పెద్ద అవుటపల్లిలో ఈ కీలకమైన రోడ్డుకు శాశ్వత డ్రైనేజీ,రోడ్డు నిర్మాణం చేపట్టాలని,ప్రజల కష్టాలను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# టీ కెఫే స్మోకింగ్ అడ్డాలుగా యువత తప్పుదారి

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత మరియు పట్టణ చుట్టుప్రక్కల ప్రాంతాలలో పెరుగుతున్న టీ కెఫేల సంఖ్యతో పాటు కొత్త సమస్య తెరమీదకి వచ్చింది. టీ తాగేందుకు మాత్రమే ఏర్పాటు చేసిన ఈ స్థలాలు ఇప్పుడు యువత సిగరెట్టు సేవనం చేసే కేంద్రాలుగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం అవుతుంది సాయంత్రం సమయంలో టి కెఫేల వద్ద గుంపులుగా నిలబడి స్మోకింగ్ చేసే యువకులు మైనర్ బాలులు కూడా సిగరెట్ పట్టుకుని కనిపించడం స్థానికులలో అసహనాన్ని రేకెత్తిస్తుంది అంతేకాకుండా జనావాసాల్లో ఇళ్ల మధ్యల స్మోకింగ్ కేంద్రాలు ఉండడం వలన పక్కన వెళ్లే ప్రజలకు పొగ తాగడం వల్ల అసౌకర్యం పిల్లల ముందే ధూమపానం




జరగడం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని నివాసితులు చెబుతున్నారు టి పేరుతో యువత వ్యసనాలకు గురవుతున్నారని తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది టి కె ఫేకు వెళ్లి స్మోకింగ్ అలవాటు నేర్చుకుంటున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇది ఇలాగే కొనసాగితే మరింత దారుణమవుతుందని తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న స్మోకింగ్ కేంద్రాలు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తూ యువతను తప్పుదారిలో పోయే విధంగా ప్రోత్సహిస్తున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు ఎక్సైజ్ శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని మైనర్లకు సిగరెట్ అమ్మే కెఫేల పై నివారణ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు టీ కెఫేల వద్ద విచ్చలవిడిగా జరుగుతున్న ధూమపానం నియంత్రించకపోతే యువత ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు ఇకనైనా పోలీసు అధికారులు ఎక్సైజ్ అధికారులు స్పందించి ధూమ పాన కేంద్రాలను నివారించి నివారణ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు

# రోటరీ క్లబ్ సేవలు అమోఘం అద్వితీయం

## రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరి గణేష్



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 24 : వరంగల్ రోటరీ క్లబ్ కుటుంబ సభ్యుల సమావేశం వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం రత్న హెూటల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో రోటరీ క్లబ్ కు కొత్తగా సభ్యులైన డాక్టర్ అవినాష్, క్యాన్సర్ స్పెషలిస్ట్, డాక్టర్ సుజీత్ ఆర్ యం ఓ ములుగు, అలాగే వ్యాపారస్తులు శ్రవణ్ కుమార్ ,పొట్టి రాజేష్ లచే ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ శరత్ బాబు మాదూరి గణేష్ లు ప్రమాణస్వీకారం తో పాటు వారికీ రోటరీ పిన్ అందించారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మాదూరి గణేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ' ఫ్రెండ్షిప్ ఫెలోషిప్ అండ్ సర్వీస్ అనే ' నినాదంతో 120 సంవత్సరాల క్రితం ప్రారంభమైన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలబడిందనీ అన్నారు. ప్రపంచం మొత్తం 1.4 14 లక్షల మంది మిలియన్ మెంబర్షిప్ తో ప్రజలకు సేవా కార్యక్రమాలు వ్యాధుల నివారణలో భాగంగా ప్రపంచానికి పోలియో ని ఎరాడికేట్ చేయడంలో రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషించింది. ప్రపంచాన్నించి పోలియో మహమ్మారి దూరమవడంలో రోటరీ యొక్క కృషి మర్చిపోలేనిద ది పొల్లి ఇరాడికేషన్ కోసం ప్రపంచవ్యాప్తంగా 2011 వరకే దాదాపుగా ఒక బిలియన్ డాలర్ల రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ఖర్చు చేయడం జరిగింది.1988లో 225 దేశాలలో ఉన్న పోలియో ఇప్పుడు కేవలం రెండు దేశాలకే పరిమితం లో రోటరీ పాత్ర తన వివిధ రంగాలలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న సేవలు నిజంగా ఎంతో అభినందనీయమని, కోవిడ్ నియంతనలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో రోటరీ క్లబ్ సేవలు అందించింది .భారతదేశంలో కూడా దాదాపు గా 350 కోట్ల రూపాయల వరకు కో విడ్ నివారణలో భాగంగా సహాయం చేయడం జరిగింది. దేశంలో వివిధ ప్రాంతాలలో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఎన్నో పేద ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఇచ్చి వారి ప్రాణాలను నిలపడంలో రోటరీ క్లబ్ ఎంతో సేవ చేసిందనీ అన్నారు. మన వరంగల్ పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ రొటీరియన్లు ఎంతో ముందుకు వచ్చి 25 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు డాక్టర్ శరత్ బాబు ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచి, వారి ప్రాణాలు కాపాడడంలో కృషి చేసిందని. ఇదే కాకుండా ఎన్నో గ్లోబల్ గ్రాండ్స్ ద్వారా పేద ప్రజలకు విద్యా వైద్యం శానిటేషన్ ఇలాంటి ప్రథమ హక్కులను అందించడంలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. వరంగల్ సెంట్రల్ వారు విజన్ సెంటర్స్ మొదలుపెట్టి భూపాలపల్లి జనగాం జిల్లాలో ఉచిత కంటి నిర్ధారణలు అనుకూలమైన చికిత్సలు చేస్తున్నారు పేద ప్రజల కోసం స్వచ్ఛమైన నీరు కోసం వాటర్ ప్లాంట్స్ నిరుపేదలైన ప్రజలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటున్న ఆడపిల్లలకి సైకిల్స్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కోసం ప్రోటీన్ పౌడర్స్ రాబోవు రోజుల్లో ఎంజీఎం హాస్పిటల్ నందు నెలలు నిండని ఆంగా వైకల్యంతో పుట్టిన పిల్లలకు నూతన ఎక్యుమెంట్ (NICU) రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ద్వారా ఉచితంగా అందిస్తూ అమెరిక నుండి డాక్టర్స్ వచ్చి ఇక్కడ ఉన్నవారికి ఒక నెల రోజుల పాటు ట్రెనింగ్ ఇచ్చి పిల్లలు చనిపోకుండా ఉండేవిధంగా శిక్షణ ఇవ్వబడుతుందని, అలాగే ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించుచున్నామన్నారు, ఈ కార్యక్రమంలో నూతనంగా వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు గా ఎన్నికైన క్లబ్ సభ్యులు ప్రముఖ న్యాయవాది చకిలం ఉపేందర్ ,తోట జగన్నాథం ,పొన్న హరినాథ్, వడ్నాల సదానందం లను కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఎన్స్ కోరే చంద్రమౌళి ,బేతి అశోక్ బాబు , జూలూరి కృష్ణమూర్తి తోట సంపత్ ,బందారి కుమారస్వామి ,రాజేందర్ కిరణ్, పోరండ్ల రత్నాకర్, ప్రసాద్, రవీందర్, వినయ్ , దేవమహేందర్ ,చిన్నాల సత్యనారాయణ, బేతిశంకరయ్య, వేణు, తోట శివకుమార్, రోటరీ మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య సిబ్బంది సేవలకు పలువురి ప్రశంసలు

నాగార్జునసాగర్ నవంబర్ 24 వాయిస్ టుడే : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్న సేవలకు పట్టణ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది అంటే కేవలం చెత్తను తీయడం మాత్రమే కాకుండా,ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించడంలో నందికొండ మున్సిపల్ సిబ్బంది కృషి మరువలేనిది,తెల్లవారుజా మునే విధుల్లోకి వచ్చి,చలిని,ఎండను లెక్కచేయకుండా సమయపాలన పాటిస్తూ.మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహిస్తున్నారు,ఇంటింటి నుంచి తడి,పొడి చెత్తను వేరు చేస్తూ సేకరించడంలో సిబ్బంది చూపుతున్న శ్రద్ధ పై పలువురు అభినందిస్తున్నారు.8 ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్న మున్సిపల్ సిబ్బంది హిల్ కాలనీ పైలన్ కాలనీలలో ప్రజలు పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదు చేసిన వెంటనే సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తున్నారు,మున్సిపల్ సిబ్బంది సేవల పైన ప్రజలు ప్రశంసల జల్లుల కురిపిస్తున్నారు. కాలనీ వాసుల ఫిర్యాదు పై వెంటనే స్పందిచం బాలాజీ నాయక్ కార్యాలయ సిబంది పైలాన్ కాలనీలో పారిశుద్ధ్య సమస్యపై కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా సిబ్బందితో హుటా హుటిన వెళ్లి సమస్యని పరిష్కరించామని బాలాజీ నాయక్ తెలిపారు,

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జడ్ పి ఎచ్ ఎస్ గుంటూరుపల్లి విద్యార్థి ఎంపిక



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 24 : వరంగల్ ఓ సిటీ లో ఈ నెల 18,న జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పర్వతగిరి మండలం గుంటూరుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బానోతు దీపిక 9వ తరగతి విద్యార్థిని పోటీల లో అత్యున్నత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల పిఈటి మన్నెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున విద్యార్థిని దీపిక కు అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా నంది మేడారం లో నవంబర్ 26 నుండి 28 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో తను పాల్గొంటుందనీ పి ఈ టి మన్నెం వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఎచ్ ఎమ్ సరళ, ఉపాధ్యాయులు సాంబయ్య , ఆనంద్ మోహన్ రావు, యన్ సాయిరాం, బొల్లం రాజు,రాజేంద్రప్రసాద్ , గోపాల్ రావు, సత్యనారాయణ, రాధిక పాల్గొన్నారు.

## కోర్టు విధుల నుంచి న్యాయవాదుల బహిష్కారం



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-24 వాయిస్ టుడే: పెద్దపెల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను కలిసి, పెద్దపెల్లి జిల్లా కోర్టు సముదాయమును పెద్దపల్లి లోనే ఏర్పాటు చేయాలంటూ విన్నవించగా, విజ్ఞప్తిని ఎమ్మెల్యే సమ్మతించకపోగా, న్యాయవాదుల పట్ల దురుసుగా, అవమానకరంగా ప్రవర్తిస్తూ, బయటకు వెళ్లిపోవాలని దురుసుగా ఆదేశించిన ఘటన జరిగింది.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పెద్దపెల్లి జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం న సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సుల్తానాబాద్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, కార్యదర్శి భూమయ్య, మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, రుద్రారపు నరసయ్య, మల్యాల కరుణాకర్, గుడ్ల వెంకటేష్, ఆవుల శివకృష్ణ, రవి కిరణ్, పృధ్వీ కృష్ణ, యుగేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, స్నేహ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

రామకృష్ణాపూర్ నవంబర్ 24 (వాయిస్ టుడే)బీ రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ మార్కెట్ ఏరియా సుభాష్ నగర్ లో సోమవారం రాత్రి ఎక్సైజ్ ఎస్సై శారద ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా మార్కెట్ ఏరియాలోని ఇళ్ల మధ్యలోని ఖాళీ జాగాలో కొన్ని గుడుంబా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. గుడుంబా అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామని ఎక్సైజ్ ఎస్సై శారద తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు అండగా నిలవాలి

తొర్రూరు, నవంబర్ 24 వాయిస్ టుడే : నిరుపేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు అన్ని విధాలుగా అండగా నిలవాలని యాదవ చైతన్య వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బత్తుల యాకయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న స్నేహ నివాస్ నిలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు సోమవారం 50 కేజీల బియ్యం, పండ్లను అందజేశారు.ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ స్నేహ నివాస్ నిలయంలో సుమారు 40 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని,వారికి ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహ నివాస్ సిస్టర్స్, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చేసిన వాగ్దానాలు ఎక్కడ?

**కాంగ్రెస్ పాలనపై పెరుగుతున్న ప్రశ్నలు**

**రిజర్వేషన్లు, నిధులు, సంక్షేమ పథకాలన్నీ మాటల్లోనే**

**బీసీ వర్గాల నమ్మకాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్**

**టీఆర్పీ రాష్ట్ర నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్**



తొర్రూరు, నవంబర్ 24 వాయిస్ టుడే : తెలంగాణలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ అమలు దిశగా కదలకపోవడంతో విస్తృతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని టీఆర్ పీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ ఆరోపించారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ "అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లో కుల గణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతాం" అని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ఆ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ప్రస్తుత 23శాతం బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతామని గట్టిగా చెప్పిన ప్రభుత్వం, ఇప్పటికీ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదు.అలాగే బీసీ సంక్షేమం పేరుతో ఏటా 20,000 కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్ల అభివృద్ధి నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ మరియు బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఇవ్వడం కూడా చేయకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీసిందని వరిపల్లి అనిల్ కుమార్ విమర్శించారు."బీసీల కోసం ఇచ్చిన ప్రతి హామీ కూడా ఇప్పటికీ అమలు కాకపోవడం చాలా విచారం. రిజర్వేషన్ల నుంచి సంక్షేమ పథకాల వరకూమాటలు ఎక్కువ, పనులు మాత్రం లేవు. బీసీలను పూర్తిగా మోసం చేసే విధానాన్ని కాంగ్రెస్ అవలంబించింది" అని తీవ్రంగా విమర్శించారు.

గొల్లకురుమలకు రెండో దశ గొర్రెల పంపిణీ 100 రోజుల్లో చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమల్లోకి రాకపోవడం పశుసంవర్ధక వర్గాలను తీవ్రంగా నిరాశపర్చింది. చేనేత కార్మికులకు సవర్ లూమ్స్‌పై 90శాతం సబ్సిడీ, సిరిసిల్ల%-%నారాయణపేట%-%భువనగిరి మెగా క్లస్టర్లు వంటి హామీలూ కాగితాలపైనే ఉన్నాయి అని మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట కూడా నిలబడలేదన్నారు. అదే విధంగా బీసీ యువతకు వడ్డీలేని 10 లక్షల రుణాలు, పూచీకత్తు రహిత విద్య%-%వ్యాపార సహాయం, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక హామీలు కూడా అమలులోకి రాకపోయాయి. ప్రతి మండలంలో బీసీ గురుకులాలు, డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యే సూచనలు కూడా కనిపించడం లేదు. కాంగ్రెస్ పరిపాలన బీసీల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని తెలిపారు, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ వర్గాలు డిమాండ్ చేసారు. అమలు చేయకపోతే త్వరలో జరగాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీల ప్రభావం ఉంటుందని అనిల్ కుమార్ తెలిపారు.



## మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి ఇందిరమ్మ చీరలు పంపిణీ

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం నవంబర్ 24: ఝరాసంగం మండలం లో కొల్లూరులో ఇందిరమ్మ చీరాల పంపిని కార్యక్రమాన్ని చెపట్టారు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ అధికారులు,పెద్దల అధ్వర్యం లో జరిపించారు...ఇట్టి కార్యక్రమములో గ్రామ పెద్దలు నందు పాటిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్, అధికారి చింతలగట్టు సుబాకర్, మహిళా సంగాల ఐకేపీ వీఓఏ మరియమ్మ, గ్రామ సంఘం ఓబీలు శివానంద,బుజ్జమ్మ,నాయకులు ఎం విష్ణు,బీరప్ప,ఈశ్వర్, సంగమేష్,శేఖర్,బాబీ పాటిల్,జీవన్ మరియు గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పుస్తక బహుకరణ కార్యక్రమం



**ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వానించిన**

**బహుజన సేన నాయకులు జింక శ్రీధర్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 24: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 బుధవారం రోజున బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని రాజ్యాంగ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా బహుజనసేన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై అవగాహన పెంచడం కోసం, విద్యార్థి దశ నుంచేలే భారత రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకంలో చేర్చాలని కోరుతున్నామని, భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరులు అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బహుజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కీ సాగర్, అక్కి సునీల్, నేదూరి రాజు, అలువాల రాము, నేదురి శ్రీకాంత్ పాల్గొన్నారు.



## మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్**

**- మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరాల పంపిణీ.**

వాయిస్ టుడే ఝరాసంగం నవంబర్ 24బీ ఝరాసంగం మండల కేంద్రమైన బర్దిపూర్ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఝరసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేసినఝరసంగం మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ .ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుంది అని మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామ మాజీ సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి. మండల సమైక్య కోశాధికారి సంగీత. ఐకేపీ వీవోఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 24 : వరంగల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించమైనది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశనికి అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, డిబిసిడిఓ పుష్పలత, డి ఈ ఓ రంగయ్య నాయుడు, డి ఏ ఓ అనురాధ డిబిసిడిఓ భాగ్యలక్ష్మి తో పాటు జిల్లాలోని హాస్టల్ ప్రిన్సిపాల్స్ సమీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ హాస్టల్లో మ్యానుఫ్యాక్చర్ తీరిపోయిన సరుకులను వాపసు చేయాలని, హాస్టల్ ఇన్చార్జులు కచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. హాస్టల్లకు సప్లై చేసే గుడ్లను టెండర్స్ సప్లై చేసిన వెంటనే పరిశీలించి ఎప్పటికప్పుడు గ్రేడింగ్ చేయాలని, కుళ్ళిపోయిన కూరగాయలను పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే రైస్ బ్యాగ్స్ ను నెల మీద కాకుండా ఎత్తులో పెట్టినట్లయితే బియ్యం నాణ్యత కోల్పోకుండా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం ఆదేశాల మేరకు పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించుటలో ప్రభుత్వమే ఎంత అయితే నిబద్ధత పాటిస్తుందో హాస్టల్ వార్డెన్స్, స్టోర్ ఇన్చార్జిలు అంతే జాగ్రత్తగా పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదన కలెక్టర్ సంబంధిత హాస్టల్ వార్డెన్స్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ,గురుకులాల సంక్షేమ హాస్టల్ త్రాగు నీరు, హాస్టల్ లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాక్స్ 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని వారు సూచించారు.